తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) కథ



# పురుష రేఖ

— నిశాపతి

వడ్డించిన విస్తరిలా సాగిపోతోన్న బస్సు అకస్మాత్తుగా మధ్య తరగతి జీవితంలా బెక్కడం ప్రారం భించింది. కాసేపు వింత వింత ధ్వనులు చేస్తూ తుళ్ళిపడింది. మరికాసేపు హోరున ఆవేదన వెళ్లగక్కింది. చివరికి సంసార సాగరం యీదలేక అలసిపోయిన గృహస్తులా రాజీపడి ఆఖరి కుదుపుతో ఆగిపోయింది.

అప్పుడు సమయం రాత్రి పదకొండు గంటలు. స్థలం తెలీదు. అప్పుడే నిద్రలేచిన సారధికి అసలేం జరిగిందో తెలీదు.

శరదృతువు. కొంచెం చిరుచలి. వెన్నెల మల్లెలు పరిచినట్లు ఆహ్లాదకరంగా వుంది.

లోపల లైట్లు వెలిగాయి.

సారధిలాగే చాలా మందికి యింకా జరిగింది తెలీదు. కునికిపాట్లు పడుతున్నారు. కొందరు కారణాంతరాల వల్ల బస్ ఆగిపోయిందని మాత్రం తెలుసుకుని, తృప్తిపడి, కిటికీ అద్దాలు జరిపి ప్రకృతిని పరిశీలించడంలో తన్మయులైపోయారు. ఒక సాహితీప్రియుడు గొప్ప 'డిటాచ్‌మెంట్'తో తన సాహితీ పఠనాన్ని పునరుద్ధరించుకున్నాడు.

కొందరు ఔత్సాహికులు మాత్రం కిందికి దిగారు.

దిగినవాళ్ళు వూరుకోక డ్రైవర్ని ప్రశ్నల పరంపరలతో వేధించడం మొదలెట్టారు.

డ్రైవరు బస్సు ఆగిన కారణాల్ని వివరించడం ప్రారంభించాడు. ఎవరూ అడ్డు తగలకపోవడంతో తన సాంకేతిక పరిజ్ఞానం మీద ఆత్మవిశ్వాసం పెంచేసుకుని యంత్ర నిర్మాణ వైచిత్రిని వర్ణిస్తూ మరింత చెలరేగిపోవడానికి ఉద్యమించాడు. క్లైమాక్స్‌లో తన పరిజ్ఞానాన్ని వినియోగించడానికి వీలు లేకుండా చేతులు కట్టేసి, చిన్న స్పానరు ముక్కకు గూడా తనవి నమ్మని, ఆర్టీసీ అధికారుల్ని 'పితామహప్రపితామహ సమేతంగా' దీవించే ప్రయత్నంలో 'సృజనాత్మక' భాషలోకి దిగాడు.

కండక్టరు మాత్రం మామూలు భాషలోనే మాట్లాడాడు. బస్సు రిపేరు 'డిపోలో తప్ప చేయలేనంత' పెద్దది. మరో బస్సు పంపించమని అటు సూర్యాపేటకో, యిటు విజయవాడకో 'మెసేజ్' యివ్వడానికి తమ వద్ద వైర్‌లెస్ సెట్లు ('నా మొహం, జాకీ గూడా లేదు') లేవు. కాబట్టి ఏదైనా బస్సు అటు నుంచి యిటుగానీ, యిటు నుంచి అటుగానీ రానిదే ఏ ఏర్పాటూ చెయ్యలేము.

ప్రయాణికులంతా 'గ్రిన్ ఎండ్ బేర్' ముఖాలేసుకుని వెళ్ళి వాళ్ళ వాళ్ళ సీట్లలో సెటిలయ్యారు.

సారధికి మాత్రం ఆ వాతావరణం ఎంతో నచ్చింది. రోడ్డుకి పదిగజాల దూరంగా వున్న పొలంలోని రాయి మీద కూర్చుని వెన్నెల్ని ఎంజాయ్ చెయ్యడం ప్రారంభించాడు.

దూరంగా సూర్యుడు అనే కొలిమిలో కాలం అనే బంగారాన్ని కరిగించగా వచ్చిన ముద్దలా వున్నాడు చంద్రుడు. రోడ్డు పక్కనున్న చెట్ల ఆకులపై పడి వెన్నెల మెరుస్తోంది. చెట్ల కొమ్మల మీద విశ్చలంగా విద్రిస్తోన్న పక్షులు వెన్నెల కాంతిలో చెట్టుకి పూసిన ఏవో నకిలీ పూలలా వున్నాయి. ఎక్కడో ఓ ఒంటరి కాకి – తెల్లవారిందనుకుని కాబోలు – 'కా..కా..' అని అరుస్తూ వెళ్ళిపోయింది. కొండల మాటున కనిపించే పల్లెలోని కిరోసిన్ దీపాలు వెన్నెల కాంతిలో వెలాతెలాపోతున్నాయి. చుట్టూవున్న గడ్డిలోంచి ఓ మిణుగురు పురుగు హఠాత్తుగా లేచి, సారధి తలచుట్టూ గిరికీలు కొట్టడం మొదలెట్టింది.

ఆలోచనల్లో లీనమై పోయిన సారధి తనకి కొంచెం అవతల యింకెవరో కూర్చుని వున్నట్లు గ్రహించాడు. 'ప్రయాణికులంతా బస్సు కుదుపులో వెచ్చదనాన్ని అనుభవిస్తోంటే యీవిడెవరో నాలాగే ఏకాంతాన్ని భుజిస్తోంది!' అనుకున్నాడు.

ఆమె లేచి అతని వైపు రెండడుగులువేసి

"నేనిక్కడ కూర్చుంటే మీకేమీ అభ్యంతరం లేదనుకుంటాను" అంటూనే నెమ్మదిగా ఎదురుగావున్న ఓ చిన్న రాయిపై కూర్చుంది.

"అభ్యంతరమా! ఇట్స్ ఎ ప్లెషర్" అన్నాడు సారధి.

"వై?" అందామె.

"ఎందుకేవిటి? వెన్నెల రాత్రి. ప్రపంచం అంచుల్లో వున్నట్లునిరామయ నిస్తబ్ద ప్రకృతి. ఎదురుగా మానవుడి ప్రగతిపై దేవుడి ఓర్వలేని తనానికి నిదర్శనంగా ఆగిపోయిన బస్సు. పక్కనే దేవుడు దయామయుడని బుజువు చేస్తూ మీరూ.."

ఆమె కొంచెం నవ్వింది.

నవ్వినప్పుడు ఆమె తెల్లటి పలువరసపై వెన్నెల తళుక్కుమని మెరిసి, ఎర్రటి ఆమె పెదాలపైకి జారిపోయి, అక్కడ యింకిపోయింది.

"కవిత్వం బాగుంది. కాని ఒక్కటడుగుతాను. ఒక మనిషిని ఆడదానిగానో, మగవాడిగానో తప్ప మనిషిగా చూడలేరా మీరు?" అంది.

సారధి ఏం చెప్పాలో తోచక బుర్ర గోక్కున్నాడు.

మళ్ళీ ఆమే అంది.

"వెన్నెల రాత్రి. ఒంటరితనం – వీటితో పాటు ఓ ఆడది ఎదురైతే ఆమెలో అందం, ఆడతనం తప్ప యింకేం కనపడవా మీకు?"

సారధి కొంచెం తేరుకుని

"చూడండి! ఈ వెన్నెల, చంద్రుడు, దూరంగా కొండలు. వింత వింత ప్రకృతి యివన్నీ గొప్ప అందాలే! కాని అంత కన్నా అద్భుతమైన అందం స్త్రీ – సౌందర్యాన్ని ఆరాధించడం తప్పంటారా మిస్... " అన్నాడు.

"హు! ఇది యింకో దగా! నిజంగా ఆ కొండల్నీ, నదుల్నీ ప్రేమించినట్లే ప్రేమిస్తున్నారా స్త్రీని గూడా?! బుల్‌షిట్! ఇకపోతే నా పేరు సరిత. డైరెక్ట్‌గా అడిగినా చెప్పేదాన్నే! ఏదో యాథాలాపంగా అడిగినట్లు నటించనక్కరలేదు" అంది.

సారధి చాలా యిబ్బందిగా ఫీలయ్యాడు. కొంచెం భయపడ్డాడు గూడాను.

మళ్ళీ ఆమే అందుకుని, "–

"ఆడదాని అందాన్ని తాజ్‌మహల్, హిమాలయాలు, వీటి సౌందర్యంలాగే అనుభవిస్తానని చెప్పేవాడు గొప్ప 'హిపోక్రాట్'. మామిడి పండు రుచిని నోటితో కాక చెవితో తెలుసుకోగలమా?" అని ప్రశ్నించారు చలంగారు" అంది.

"మీకు సాహిత్యంతో బాగా పరిచయం వున్నట్టుందే!" అన్నాడు సారధి సంభాషణని తొందరగా ముగించెయ్యడం యిష్టంలేక.

"ఆ అంటే వుంది. లేదంటే లేదు. ఒక వేళ వుందని అనుకుంటే అందుకు నేనేమీ గర్వపడడం లేదు. ఏ సాహిత్యం చూసినా నాకు ఒకటే కనిపిస్తుంది. స్త్రీని పురుషుడు కేవలం భోగ్యవస్తువుగా చూడడం, ఆ విషయం ఎవరూ కనుక్కోకుండా వుండడానికి.. ఓహ్! లెక్కలేనన్ని వర్ణనలూ, ఉపమానాలూ, భాషా చాతుర్యాలూ, అదీ, యిదీని. ఈ నగిషీ బట్టలు తొలిగించి చూడండి! ఎంత గొప్ప గ్రంథం అనుకునే దాని వెనకైనా పురుషుడి పిపాసా చక్షువు నిరంతరంగా పరిశీలిస్తూనే వుంటుంది – పురుగుల కోసం వలపన్ని కూచునే సాలీడులా.." అంది.

సారధి వినడం లేదు. అతని ఆలోచనలు. 'బట్టలు తొలగించి చూడ్డం' దగ్గరే ఆగిపోయ్యాయి.

ఆమె మాత్రం అలాగే కొనసాగిస్తూ

"విచిత్రం చూశారా? స్త్రీని వంచించడం పురుషుడి స్వభావంలో ఎంతలా భాగం అయిందంటే తను అలా చేస్తోన్నట్లుగూడా అతనికి తెలీదు. అలాగే స్త్రీకీ – వంచించబడడమూ, ఆ విషయం గ్రహించలేక దానిని – పురుషులేర్పరచిన వర్గీకరణల్లో ఒకటిగా – పాతివ్రత్యమనో, ప్రేమ అనో, మాతృత్వం

## ఆనందంతో నాగార్జున అభిమానులు



ప్రముఖ హీరో నాగార్జున, విశ్వసుందరి సుస్మితా సేన్ కలిపి నటించనున్నారన్న వార్త నాగార్జున అభిమానుల్లో ఆనందం తాండవింపచేస్తోంది. ప్రముఖ నిర్మాత కె.టి. కుంజుమోన్ వీరిద్దరినీ కలిపి నాలుగు భాషల్లో తెలుగు, హిందీ, తమిళం, మళయాళంలో చిత్రం తీయాలనుకోవడం, ఫిబ్రవరితో షూటింగ్ మొదలుపెట్టాలని సన్నాహాలు చేయడం మెచ్చదగినది. ఈ విషయం తెలుసుకున్న బయ్యర్స్ అప్పుడే పెద్ద మొత్తంలో కొనుగోలు చేయడానికి ఉత్సాహం చూపుతున్నారు. నాగార్జున, సుస్మితా సేన్ కలిపి నటించే ఆ చిత్రం ఎంత సంచలనం సృష్టిస్తుందో చూడాలి.

– 'శ్రీను'



## భూపాలరాగం పలకని చిత్తూరు నాగయ్య



మొదట్లో హీరోగా, తరువాత అనేక వందల చిత్రాల్లో నటించిన మహానటుడు చిత్తూర్లు నాగయ్య. ఆయన చాలా చిత్రాలకు గాయకుడు, సంగీతం సమకూర్చిన ప్రతిభాశాలి.

ఆయన పోతన, వేమన, త్యాగయ్య చిత్రాల స్థాయిని మించి, తనకు అభిమానపాత్రమైన 'రామదాసు' చిత్రముండాలని, ఆ చిత్రం స్వయంగా నిర్మించారు.

అయితే. అనేక కారణాల వల్ల అది ఒక దశాబ్దం పట్టింది పూర్తికావటానికి. ముఖ్యంగా ఆర్థికమైన ఇబ్బందులు ఆయన జీవితంలో మరీ ఆయనని కృంగదీశాయి.

ఎవరయినా ఆయన పెద్దరికాన్ని పురస్కరించుకుని కుశల ప్రశ్నలు వేస్తే "ఏమిటో... ఒక్క 'భూపాల' విషయంలో తప్ప, మిగతా అన్ని విషయాలలోనూ ఫర్వాలేదు బాబూ" అంటూ సమాధానం చెప్పేవారు.

సంగీతంలో ప్రముఖమైన 'భూపాలరాగం'లో ఒక ప్రత్యేకత వుంది.

అందులో తక్కిన సంగీత రాగాల్లో ఉండే 'మ...నీ' – అనే రెండు స్వరాలూ వుండవు.

ఎన్ని వున్నా, 'విటమిన్–ఎం' – 'మనీ' లేని లోపం, ఎవరూ పూరించలేనిది – అని ధ్వనించేట్టు నాగయ్యగారు, నిర్మగర్భితంగా చమత్కరించేవారన్నమాట, తన ఆర్థిక స్థితిని చెప్పక చెబుతూ.

సేకరణ : ఎం.డి. సౌజన్య

అనో – భ్రమ పడడమూ స్త్రీ స్వభావంలోనూ భాగం అయి కూచుంది" అంది.

ఈ హాల్లో నించి బలవంతాన బైట పడి

"మీరు స్త్రీ పురుషుల మధ్య వుండే సహజమైన ఆకర్షణకి వక్రభాష్యం చెబుతున్నారంటాను" అన్నాడు సారధి.

"పొరబడుతున్నారు. నేను చెబుతోంది ఆకర్షణ గురించి కాదు. ఆ ఆకర్షణని పురుషుడు 'ఎక్స్‌ప్లాయిట్' చెయ్యడం గురించి. పురుషుడి హిపోక్రసీ గురించి. స్త్రీని వీలైనంతగా అణగదొక్కడం గురించి. స్త్రీ గూడా పురుషుడిలాగే రక్తమాంసాలూ, యిష్టానిష్టాలూ వున్న ఒక 'సెపరేట్ ఎంటిటీ' గా ఎందుకు బ్రతకలేకపోతోంది?"

"ఎందుకు బ్రతకడం లేదు? ఇప్పుడు స్త్రీలకి అన్నింట్లో సమానహక్కు లిచ్చాంగా!"

"చూశారా? మీ మాటల్లో మీకు తెలీకుండానే పురుషాహంకారం ఎలా బైటపడిపోతోందో? స్త్రీలకి సమాన హక్కులు మీరు యిచ్చారా? ఇవ్వడానికి మీరెవరండీ? మీరిస్తే పుచ్చుకునే హక్కులు, అసలవేం హక్కులు?"

"మీ వాదనకి అడ్డు తగులుతున్నాననుకోకండి! అసలు సమానత్వం అనేది సృష్టిలో సాధ్యం అవుతుందంటారా? పురుషుడు స్త్రీని 'డామినేట్' చెయ్యడం మానేస్తే, స్త్రీయే పురుషుణ్ణి 'డామినేట్' చేస్తుంది. మాతృస్వామ్య వ్యవస్థలో స్త్రీ పురుషుణ్ణి డామినేట్ చేసింది కాదా? 'సర్వైవల్ ఆఫ్ ది ఫిట్టెస్ట్' పరిణామ క్రమంలో ఓ భాగం. కనుక అసలు సమానత్వం అన్నదే మిథ్య అంటాను"

"మీరు చెప్పింది కొంత వరకూ నిజమే! సృష్టిలో సమానత్వం సాధ్యం కాదు– ఇంటలెక్చువల్ ప్లేన్‌లో. ఆ తేడాలని ఏ మార్క్సిజమూ మార్చలేదు గనక. కాని యీ సిద్ధాంతాన్ని ఇండివిడ్యువల్ వ్యక్తుల పరంగా మాత్రమే అన్వయించడం కుదుర్తుంది. ఒక జాతిని మొత్తంగా అణగదొక్కడాన్ని యీ సిద్ధాంతం చూపి సమర్థించుకోవడం 'కుతర్కం' అంటాను"

"బహుశా, అవునేమో! కాని నాకో సందేహం! 'టూపర్సనల్' అనుకోకపోతే జవాబు యివ్వండి. ఇవాళ చట్టం, న్యాయం, అన్నీ పురుషుడికి అనుగుణంగానే వున్నాయి. అలాంటప్పుడు ఏ పురుషుడూ చేజేతులా తన ఆధిక్యాన్ని వదులుకోడుగదా! మరి మీ జీవిత భాగస్వామి విషయంలో మీరు ఎలాంటి వాడిని ఎన్నుకోదల్చుకున్నారు?"

"మీరు చెప్పింది నిజమేనునుకున్న సరంగా సమాజం మారిపోదు. బహుశా నన్నర్థం చేసుకుని నా 'కాన్సెప్ట్'ని జీవితంలో అమలుపరిచే పురుషుడిని నేను 'ఎక్స్‌పెక్ట్' చేస్తున్నానేమో! ఆ విషయం యింకా నేనేమీ ఆలోచించలేదు" అంది.

"నేను మిమ్మల్ని అర్థం చేసుకున్నాను" అన్నాడు సారధి. అని గబుక్కున అప్రయత్నంగా అన్నవాడిలా కంగారుపడి "అంటే.. ఐ మీన్..." అంటూ మాటలకి తడుముకున్నాడు.

ఆమె కళ్ళెత్తి ఒక్క క్షణం అతని వైపు చూసి నవ్వి "ఇట్స్ ఓకే" అంది.

సారధి తటపటాయిస్తూ "మీ అడ్రస్ యిస్తారా? ఇఫ్ యు డోంట్ మైండ్. విజయవాడలో కలుస్తాను" అన్నాడు.

ఆమె ఏమీ సంకోచించకుండా హ్యాండ్ బ్యాగ్‌లోంచి ఓ కార్డు తీసి యిస్తూ,

"ఇది మా నాన్నగారి కార్డు. తప్పక రండి" అంది.

సారధి ఆ కార్డు జేబులో పడేసుకున్నాడు. రేపు ఉదయం తన పని అయ్యాక ఏ సాయంకాలమో వెళ్తే యీవెనింగ్ అందంగా గడిచిపోతుంది.

హోటల్ షవర్ క్రింద ఫ్రెష్‌గా స్నానం చేసి నీట్‌గా డ్రెస్ అయి, కొంచెం 'యింటిమేట్' కొట్టుకుని తయారయ్యాడు సారధి పెళ్ళి చూపులకి.

పెళ్ళి కూతురి స్థానంలో సరిత ఒద్దికగా కూచుని వుంది. సారధి వైపు చూసి ఒక్క క్షణం ఆశ్చర్యపోయి, ఆ తర్వాత అల్లరిగా నవ్వింది.

** ** **

ఆఫీసుకి తిరిగొచ్చాక హైదరాబాదులో ఫ్రెండ్స్ అడిగారు సారధిని.

"ఏం రోయ్. పెళ్ళి చూపులకి వెళ్ళొచ్చావట, పిల్లనచ్చిందా?" అని.

"అమ్మాయి బాగుంది గాని, చాలా 'ఫాస్ట్' గురూ! అది కాపరం చేసే టైపు కాదు. అదృష్టం బాగుండి ముందే తెలిసింది" అన్నాడు సారధి.